శ్రీరస్తు

# వేమన శతకము

(టీకా తాత్పర్య సహితము)


శతావధాని — అనుముల వేంకట శేషకవి

విరచితము



పబ్లిషర్సు

బాల సరస్వతీ బుక్ డిపో,

(రిజిష్టర్డు) ఎడ్యుకేషనల్ పబ్లిషర్సు, కర్నూలు.

6. సుంకురామ చెట్టి వీధి, మద్రాసు-1.



(కాపీరైటు రిజిష్టర్డు)



1971

వెల 0.40 పై.

# వేమన శతకము

## టీకా తాత్పర్య సహితము

### 1. మంచివస్తువు

ఆ. నిక్కమైన మంచి నీలమొక్కటి చాలుఁ
దళుకుబెళుకురాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను జాలదా యొక్కటి
విశ్వదాభిరామ వినుర వేమ. 1

1\. టీ. విశ్వ = సకలమైనవానిని, ద = ఇచ్చెడి, అభిరామ = ప్రియమైనవాఁడా, వేమ = ఓ వేమన్నా. వినుర = వినుము, నిక్కమైన = నిజమైన, మంచినీలము = ఇంద్రనీలమణి, ఒక్కటిచాలు = ఒకటి చాలును. తళుకుబెళుకురాళ్లు = గులకరాళ్లు, తట్టెడేల = తట్టెడెందుకు ఇలను = భూమిలో, చాటు పద్యము = అందఱ నోటికి రుచిగానుండెడి పద్యము, ఒక్కటి చాలదా = ఒకటే చాలును.

తా. ప్రపంచజనులకు ప్రియమైన వాక్కుగల యో వేమన్నా! వినుము. తట్టెడు గులకరాలకంటె నొక మంచినీలము మేలు. అటులనే వ్యర్థపద్యము లన్నిటికంటె నొక చాటుపద్యమే మేలుకదా!

ఆ. గంగిగోవుపాలు గంటెడైనను జాలుఁ
గడివెడైన నేల ఖరముపాలు
భక్తిగలుగు కూడు పట్టెడే చాలదా
విశ్వదాభిరామ వినుర వేమ. 2

2\. టీ. గంగిగోవుపాలు = శ్రేష్ఠమైన నల్లని యావుపాలు, ఖరము పాలు = గాడిదపాలు.

తా. కడివెడు గాడిదపాలుకంటె, గరిటె డావుపాలు మేలైనట్లు భక్తిగలకూడు పట్టెడె చాలును.

# ఆదర్శ
# ఆంగ్లేయ బోధిని


గ్రంథకర్త:

విద్వాన్ A. సుబ్బరాయ గుప్త, M.A., B.O.L., B.Ed.

(Retired Lecturer and Research Scholar)


ఈ పుస్తకము చిన్నలకు, పెద్దలకు, ఆంగ్లములో అక్షరజ్ఞానము లేనివారుకూడ మా ఆంగ్లేయబోధిని సహాయముతో అందరు 60 దినములలో నేర్చుకొనవచ్చును. మా ఆంగ్లేయబోధిని బాల బాలికలకు చాలా సహాయపడు మిత్రుడు. మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషుకు ఉచ్చారణ (Pronounciation) పలుకుటకు తెలుగులో వ్రాయబడి యున్నది. ఇదిగాక మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషుకు తెలుగు గ్రామరు వ్యాసము (Essay-writing) ఉత్తరములు వ్రాయుట (Letter-writting), సామెతలు (Proverbs) కథలు (Stories) మున్నగు విషయములు చక్కగా సులభ శైలిలో వ్రాయబడియున్నది.

సుమారు 600 పేజీలుగల పుస్తకము వెల రూ. 7-00


బాలసరస్వతీ బుక్ డిపో, మద్రాసు-1, కర్నూలు.

Printed at the Murali Power Press, Hyderabad-27.